ప్రజాశక్తి

గురువారం 9 నవంబర్ 2023   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వానతో పైర్లకు ఊపిరి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మూడ్రోజులుగా మోస్తరు వానలు - రైతుల నీటి కష్టాలకు తాత్కాలిక తెర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీగా వర్షం కురిసింది. పల్నాడు జిల్లాలో మూడ్రోజులుగా జల్లులతో కూడిన వర్షం కొనసాగుతోంది. గత 40 రోజులుగా వర్షం లేక ఇబ్బంది పడుతున్న రైతులకు తాజా వర్షాలు ఎంతో ఊరటనిచ్చాయి. పల్నాడు, గుంటూరు జిల్లాలో బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. తాడేపల్లి, మంగళగిరి, పెదకాకాని, గుంటూరు, ప్రత్తిపాడు, తాడికొండ, పొన్నూరు, అమరావతి, నరసరావుపేట, చిలకలూరిపేట తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం పడింది. తెనాలిలో ఒక మోస్తరు వర్షం కురిసింది.

పల్నాడు జిల్లాలో మిర్చి, పత్తికి ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు భావిస్తున్నారు. ఇప్పటివరకు నీటి ఎద్దడితో అల్లాడుతున్న మిర్చి పైరుకు వర్షం ఊపిరిపోసింది. ఈ వర్షం వల్ల కొన్ని ప్రాంతాల్లో ఒక తడి పెట్టినంతగా ఉపయోగపడిందని రైతులు చెబుతున్నారు. ప్రధానంగా మాచర్ల, పిడుగురాళ్ల, రెంటచింతల, గురజాల, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, అమరావతి, పెదకూరపాడు, రాజుపాలెం, నకరికల్లు, వినుకొండ, బొల్లాపల్లి, ఈపూరు, నర్సరావుపేట, చిలకలూరిపేట తదితర మండలాల్లో మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయిలు ఖర్చుపెట్టి ఆయిల్ ఇంజన్లు, ట్రాక్టర్ల ద్వారా పైర్లకు కడవలతో నీరుపెట్టిన దుర్భర పరిస్థితి నుంచి తాత్కాలికంగా బయటపడ్డార. గుంటూరు జిల్లా పరిధిలో డెల్టాలో కూడా బుధవారం కురిసిన వర్షంతో కరువు సమస్య తాత్కాలికంగా తొలగిపోయింది. అయితే వరిపొట్ట దశలో ఉన్నందున ఎక్కువగా వర్షం కురిసి ముంపు సమస్య ఏర్పడితే కొంత నష్టం జరగవచ్చునని భావిస్తున్నారు. పత్తి కాయలు, పూత రాలిపోయే ప్రమాదం ఉంది. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి తడిసి రాలిపోతుందన్న ఆందోళనా లేకపోలేదు. అల్పపీడన ప్రభావంతో వర్షాలు మెరుగ్గా కురవడం వల్ల వర్షాభావ పరిస్థితులు ప్రస్తుతానికి తొలగిపోయినట్టేనని చెబుతున్నారు.

మంగళగిరి మండలం పెదవడ్లపూడిలో వర్షంలో వాహనదారులు

తాడేపల్లి, మంగళగిరి, గుంటూరు తదితర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం వేళ పలు పట్టణాల్లో కుండపోతగా వర్షం కురవడం, రోడ్లపైకి నీరు, కాల్వల్లోని మురుగు నీరు పారడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. ప్రధానంగా కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే వారు, ప్రయాణం నుంచి తిరిగి వచ్చే వారు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు వర్షంతో గుంటూరు మిర్చి యార్డులో బయట ఉంచిన బస్తాలు కొంత వరకు తడిశాయి. సాయంత్రం 4 గంటల సమయంలో ఆకస్మికంగా కురిసిన వర్షంతో రైతులు ఆదరబాదరగా మిర్చి టిక్కిలు షెడ్లల్లోకి మార్చుకున్నారు. అలాగే ఆరుబయట ఆరబోసిన మిర్చిని కూడా గోతాల్లోకి ఎత్తుకునేందుకు రైతులు పరుగులు పెట్టారు.

సభలో మాట్లాడుతున్న డి.రమాదేవి

కరువు తాండవం.. ధరల దరువు..

- రైతుల ఆత్మహత్యలు పట్టని సిఎం
- కేంద్రంపై పోరాటంలోకి కలిసి వచ్చేలా పార్టీలను ప్రజలు ఒత్తిడి చేయాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్
- మద్యాన్ని తగ్గిస్తామని హామీనిచ్చి ఆదాయాన్ని పెంచుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి
- పల్నాడు జిల్లాలో ముగిసిన ప్రజారక్షణభేరి బస్సు యాత్ర

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కరువు, నిరుద్యోగం తాండవిస్తుంటే, ధరలు విపరీతంగా పెరుగుతుంటే ఇవన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనిపించడం లేదా? అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ నిలదీశారు. అప్పుల బాధతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా, మంగళవారమే కర్నూరులు జిల్లాలో ఒక రైతు ఆత్మహత్యకు పాల్పడినా ముఖ్యమంత్రికి పట్టడం లేదని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర పల్నాడు జిల్లాలో రెండోరోజైన బుధవారమూ కొనసాగింది. ఈ సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. సభకు సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. గఫూర్ మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి ధ్యేయంగా సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర చేపట్టిందని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేందుకు సిద్ధమైందని, దీనికితోడు రాష్ట్రానికి అన్ని విధాల అన్యాయం చేసిందని, ప్రత్యేక హోదా ఇవ్వలేదని, పోలవరాన్ని పూర్తి చేయలేదని, అయినా వైసిపి, టిడిపి ప్రశ్నించడం లేదని అన్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలేవీ సిఎం చేపట్టలేదని, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను విస్మరించారని, రాజధానిని లేకుండా చేశారని, పరిశ్రమలు రాలేదని, రాష్ట్ర

▶ 2లో

గుంటూరు జిల్లాకు నేడు బస్సు యాత్ర

తెనాలి నుంచి తాడేపల్లి వరకు పర్యటన

2 లో

నకిలీ పురుగు మందులు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మార్కెట్‌లో విరివిగా అమ్ముడు పోతున్న పురుగు మందులను పోలిన నకిలీ బ్రాండ్లను మార్కెట్‌లో విక్రయిస్తుండగా బుధవారం పల్నాడు జిల్లా మాచవరం మండలం మోర్జంపాడు వద్ద విజిలెన్సు అధికారులు బుధవారం దాడి చేసి రూ.56 వేల సరుకును పట్టుకున్నారు. బిలేవియా అనే బ్రాండ్ పేరుతో దాన్ని పోలిన నకిలీ బ్రాండ్‌తో నకిలీ పురుగు మందులు తయారు చేసి అమ్ముతూ రైతులను మోసగిస్తున్నట్లు గుర్తించినట్టు విజిలెన్సు అధికారులు తెలిపారు. మోర్జంపాడులోని వేంకటేశ్వర ఫెర్టిలైజర్స్ షాప్‌లో తనిఖీలు చేయగా మంచాల చంద్రశేఖరరెడ్డి ఫుడ్ మిషనరీ కార్పొరేషన్‌కు చెందిన బిలేవియా అనే పేరు గల పురుగు మందుకు, నకిలీ పురుగు మందు తయారు చేసి అమ్ముతున్నట్టు గుర్తించారు.

▶ 2లో

గుంటూరులోని హిందూ కాలేజీ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి, యువజన సంఘాలు... బంద్‌తో పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో పాఠశాల నుండి బయటకు వస్తున్న విద్యార్థినులు

4,5 లో

మూతపడ్డ విద్యాసంస్థలు

17న వరికపూడిశెలకు సిఎం జగన్ శంకుస్థాపన

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడు ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న వరికపూడిశెల ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కోసం ఈనెల 17వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాచర్లకు రానున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. సిఎంకు స్వాగతం పలికేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

ఆర్టీసీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ధర్నా

8 లో

హెచ్ఆర్ 16 శాతం అమలు చేయాలి

పత్తి రైతుల వివరాలు రైతు భరోసా కేంద్రాల్లో నమోదు

ప్రజాశక్తి-గుంటూరు : సిసిఐ కేంద్రాల్లో మద్దతు ధరకు పత్తిని విక్రయించుకునేందుకు వీలుగా జిల్లాలో పత్తి సాగు చేసిన రైతులందరి వివరాలను ఆర్బీకే కేంద్రాల్లో నమోదు చేసేలా వ్యవసాయ సహాయకులను మండల, జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పత్తి సాగు చేస్తున్న మండలాల్లోని ఆర్‌బికెల్లో ఈ-క్రాప్ వివరాల ఆధారంగా పత్తి సాగు చేసిన రైతులకు మద్దతు ధరకే సిసిఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించుకునేలా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు ఎరువుల అవసరం ఉంటుందని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఆర్బీకేల ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. పేదలందరికీ ఇళ్ల పథకం లే ఔట్లలో ఇళ్ల నిర్మాణాలను ప్రతివారం లక్ష్యాల మేరకు పూర్తయ్యేలా గృహ నిర్మాణ శాఖాధికారుతో పాటు మండల స్థాయి అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు.

ఎంపీ అయోధ్య రామిరెడ్డిని కలిసిన అలీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారులు, ప్రముఖ సినీ నటుడు మహమ్మద్ ఆలీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలీ రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డిని శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్య వరప్రసాద్, మర్రి రాజశేఖర్, వైసిపి మైనార్టీ నాయకులు ఎమ్‌డి ఫిరోజ్ పాల్గొన్నారు.

మార్చురీ బాక్సు మరమ్మతులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పాత మార్చురీ బాక్స్ మూతపై అద్దం పాడైపోయింది. దీనికి మరమ్మతు నిమిత్తం రూ.7 వేలను ప్రజారోగ్య వేదిక ప్రకటించింది. ఈ మొత్తాన్ని బుధవారం ప్రభుత్వ వైద్యశాల క్లర్క్ సికిందర్‌కు డాక్టర్ సాయి ప్రసాద్ అందజేశారు. దీంతో నూతన అద్దాన్ని కొనుగోలు చేసి మార్చురీ బాక్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ మార్చురీ బాక్స్‌ను కొన్నేళ్ల కిందట డాక్టర్ సాయి ప్రసాద్ కొనుగోలు చేసి వితరణగా అందించారు.

ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘం ప్రత్యేక, అత్యవసర సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి. ఇంచార్జ్ చైర్పర్సన్ మాలేపాటి హరిప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో బుధవారం సమావేశాలు నిర్వహించారు. అజెండాలో పొందుపరిచిన ఒకే ఒక్క అంశాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించటంతో ప్రత్యేక సమావేశం ముగిసింది. తదుపరి అత్యవసర సమావేశాన్ని కొనసాగించారు. అజెండాలో పొందు పరిచిన మొత్తం 30 అంశాలను సభ్యులు ఆమోదించారు. పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లు ఖరారైనా కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించకపోవడంపై సమావేశంలో చర్చించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.నాగవేణితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డుల్లో సమస్యలను ఇన్‌ఛార్జి చైర్మన్ దృష్టికి తెచ్చారు. సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఇన్‌ఛార్జి చైర్మన్, అధికారులు చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందులు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

మిర్చి పైర్లకు తెగుళ్ల నివారణకు ఈ మందు వినియోగిస్తారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఏటా 50 వేల లీటర్లు విక్రయిస్తున్నారు. గ్రామానికి చెందిన బాసం గోపీరెడ్డి ఈ మందులను బిల్లులు, ఇన్వాయిస్‌లు లేకుండా సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. గతంలో ఒక పురుగుమందుల కంపెనీలో పనిచేసిన స్వల్ప అనుభవంతో నకిలీ మందులు తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఈ మందు ఎక్కడ తయారు అవుతుంది? ఎవరెవరు అమ్ముతున్నారు? అనేది విచారణ చేస్తున్నట్లు అధికార్లు తెలిపారు. దుకాణంలోని రూ.56,160 విలువ కలిగిన 240 మిల్లీ లీటర్లతో కూడిన 20 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో వ్యవసాయ శాఖాధికారి రమణకుమార్, ఎస్ఐ రామచంద్రయ్య పాల్గొన్నారు.

పాఠశాలలు బంద్

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు తాడేపల్లిలో బంద్ పాక్షికంగా జరిగింది. ప్రైవేటు విద్యాసంస్థలన్నీ మూసి వేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడేపల్లి పోలీసులు ఆయా పాఠశాలల వద్ద బందోబస్తు నిర్వహించారు.

కరువు తాండవం.. ధరల దరువు..

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధిపై జగన్‌మోహన్‌రెడ్డికి చిత్తశుద్ధే లేదని విమర్శించారు. అధికారం కోసం జగన్ - చంద్రబాబు పోట్లాడుకుంటుంటే వారితో కలిసి పవన్ రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెడుతున్నారని, రాష్ట్రానికి ద్రోహం చేసే ఇలాంటి చర్యలు మానుకుని కేంద్రంలోని బిజెపిపై సాగే పోరాటంలో కలిసి రావాలని సూచించారు. ఇందుకోసం ఆ పార్టీలపై ప్రజలు ఒత్తిడి తేవాలని, అందులో భాగంగా ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ఏడాదికి 20 శాతం చొప్పున మద్యాన్ని తగ్గిస్తామని ఎన్నికలప్పుడు చెప్పిన వైసిపి ఇప్పుడా మాటను తప్పిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో మద్యం వాటా రూ.16 వేల కోట్లు ఉండేదని, ఇప్పుడది రూ.23,500 కోట్లకు పెరిగిందని విమర్శించారు. పంటలకు మద్దతు ధరలు దక్కక నష్టపోయిన రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, మరోవైపు కందిపప్పు కిలో రూ.170కు పెరిగిందని, ఇదే తరహాలో నిత్యావసర సరుకుల ధరలన్నీ విపరీతంగా పెరిగాయని చెప్పారు. అయితే జనం ఆదాయాలు మాత్రం పెరగలేదని అన్నారు. డ్వాక్రా మహిళల డబ్బులను వైసిపి నాయకులు వాడుకోవడం సిగ్గుచేటని, ఈ పాలన పట్ల ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని చెప్పారు. కేంద్రంలోని బిజెపి తన రాజకీయ అవసరాల కోసం ఈడి, సిబిఐ, ఐటిలను వాడుకుంటోందని, అదాని, అంబాని అడిగింది ఇవ్వకపోతే ఆ సంస్థల ద్వారా దాడులు చేయిస్తోందని దుయ్యబట్టారు. బిజెపి దురాగతాల నుంచి రాష్ట్రాల హక్కులను నిలబెట్టుకోవాలని, జనం పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన వై.రాధాకృష్ణ మాట్లాడుతూ యడవల్లి, మురికిపూడి తదితర గ్రామాల్లో సుమారు 700 ఎకరాలను దళితుల వద్ద నుండి లాక్కున్నారని, దీనిపై పోరాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం విధిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు తాండవిస్తుండగా 13 మండలాల్లోనే కొద్దిగా కరువు ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం దారుణమని అన్నారు. ఇప్పటికే పనుల్లేక కూలీలు, పేదల వలసలు పెరిగాయని, ఈ నేపథ్యంలో ధరలను నియంత్రించడంతోపాటు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది పత్తి దిగుబడి ఎకరాకు రెండు క్వింటాళ్లకు మించి రాదని, ఎకరాకు రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు నష్టాల బాటలో ఉన్నారని అన్నారు.

ప్రజానాట్య మండలి కళాకారుల ప్రదర్శనలు

రైతులకు రూ.20 వేల పరిహారం ఇస్తామని తన మేనిఫెస్టోలో టిడిపి చెబుతోందని, అయితే అందులో కౌలురైతులు ఉన్నారా? అని ప్రశ్నించారు. అధికార ప్రతిపక్షాలు ప్రచారం కోసం ఇళ్లకు వచ్చే సందర్భంలో ఈ సమస్యలన్నింటిపైనా ప్రజలు నిలదీయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, దయా రమాదేవి, కె.ఉమామహేశ్వరరావు, భాస్కరయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు, పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎన్.కాళిదాసు, బి.శంకరరావు, టి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో కళాకారులు విప్లవ గీతాలను ఆలపించారు.

ఓటుపై సందేహాల పరిష్కారానికి హెల్ప్‌డెస్క్

ప్రజాశక్తి - గుంటూరు

ఓటుపై సందేహాల నివృత్తికి గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులపై బుధవారం కమిషనర్ తన ఛాంబర్‌లో సమీక్షించాఉ. గురువారం నుండి ఈ హెల్ప్ డెస్క్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ హెల్ప్ డెస్క్‌కు నేరుగా వచ్చిగానీ, 0863-2345104, 2345105 నంబర్లకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 గంటల లోపు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఓటర్ల జాబితా నూరు శాతం పారదర్శకంగా ఉండేలా బిఎల్‌ఓలు, సూపర్వైజరి అధికారులు భాధ్యత తీసుకోవాలని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, బిఎల్‌ఓలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ (ఇన్‌ఛార్జి) సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీప్లానర్ కోటయ్య, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్లు ప్రసాద్, సాంబశివరావు, పద్మ పాల్గొన్నారు.

టిడిపి అనుబంధ సంఘ నాయకుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరంలో మంగళవారం రాత్రి టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు అధ్యక్షతన టిడిపి అనుబంధ సంఘాల నాయకుల ప్రమాణ స్వీకారం జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో టిడిపి పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టి, బిసి, క్రిస్టియన్, మైనార్టీ సెల్ నాయకులతో తెలుగుదేశం మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. వడ్డేశ్వరం గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షులు గా షేక్ జానీ, ప్రధాన కార్యదర్శిగా నాగుల్ మీరా, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా వడ్డేశ్వరం ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా సరిగల ప్రభాకర్, తెలుగు యువత అధ్యక్షులుగా రంగిశెట్టి వెంకటేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, తెలుగు యువత నాయకులు షేక్ నాగూర్ వలి, కామినేని సాంబశివరావు, వడ్డేశ్వరం అబ్రహం, కాట్రగడ్డ గోపాలకష్ణయ్య, కత్తిక శ్రీరాములు, కాట్రగడ్డ లక్ష్మణరావు, చావలి సురేష్, జోరుగా దాస్, షేక్ కరీమా, కరీమున్నీసా, వడ్డేశ్వరం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాకు నేడు బస్సు యాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ వివిధ అంశాలపై ప్రజలను చైతన్య వంతం చేసేందుకు సిపిఎం రాష్ట్ర రాజకీయ ప్రచార జాతా (ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర) గురువారం గుంటూరు జిల్లాలో జరగనుంది. యాత్ర బాపట్ల జిల్లా వెల్లటూరు నుంచి తెనాలికి చేరుకోనుంది. ఉదయం 9 గంటలకు తెనాలిలోని అన్నాబత్తుని పురవేదిక వద్ద జరిగే సభలో సిపిఎం నాయకులు ప్రసంగిస్తారు. 11 గంటలకు గుంటూరు చేరుకుని పాత బస్టాండ్ వద్ద జరిగే సభలో నాయకులు ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు పెదకాకాని, సాయంత్రం 4 గంటలకు మంగళగిరి మండలం కాజ, 5 గంటలకు మంగళగరి, ఆరు గంటలకు ఉండవల్లి చేరుకుంటుంది. జతాలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు.

ఇజ్రాయిల్ దుశ్చర్యలపై నిరసనకు నేడు సన్నాహక సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గాజాలో మానవ మారణకాండని ఆపాలని కోరుతూ త్వరలో గుంటూరులో పెద్ద ఎత్తున నిరసన తెలిపేందుకు గురువారం సాయంత్రం 4 గంటలకు స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో బహుజన, ప్రజా సంఘాల, వామపక్షాల, మైనార్టీ సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్టు ప్రముఖ న్యాయవాది వై.కోటేశ్వరరావు (వైకె) తెలిపారు. గుంటూరులో బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

గుంటూరు ఛానల్ విస్తరణ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

వరి, మిర్చి పంటలకు నీరందకపోవటంతో అన్నదాతలు అగచాట్లు పడుతున్నారని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్‌రావు అన్నారు. ఈరోజు నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదనందిపాడులోని కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా గుంటూరు ఛానల్‌ను (పెదనందిపాడు హైలెవెల్ ఛానల్) ఏర్పాటు చేయాలనే ఈ ప్రాంత ప్రజల ఆందోళనలను ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయి. కొమ్మమూరు కాల్వకు, గుంటూరు ఛానల్‌కు పులిచింతల నుండి, పట్టిసీమనుండి మాత్రమే నీరు వస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించుటకు భూసేకరణ

మాట్లాడుతున్న డాక్టర్ కొల్లా రాజమోహన్

ప్రక్రియను పూర్తి చేసి పనులు మొదలుపెట్టకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో నల్లమడ రైతు సంఘం కార్యదర్శి వై.అంకమ్మ చౌదరి, నాయకులు కొల్లా రామన్, రావి శివరామకృష్ణయ్య, కొల్లా వెంకయ్య చౌదరి, ఈదర భ్రమరాంబ, కొల్లా నిర్మల, గద్దె హరిబాబు, తుమ్మల సరళ దేవి పాల్గొన్నారు.

'మంగళగిరిలో వైసిపి గెలుపు ఖాయం'

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో వైసిపి మరోసారి గెలవడం ఖాయమని రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేశారని అన్నారు. అందువలన ప్రజలు మళ్ళీ వైసీపీని గెలిపిస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు ఎన్ రాజా నారాయణ, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, ఎమ్‌డి ఫిరోజ్, డి.వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వలసకూలి మృతి

ప్రజాశక్తి - రెంటచింతల

బోరింగ్ వాహనం రివర్స్ చేస్తుండగా విద్యుత్తు తీగలు తగిలి ఓ యువకుడు మతి చందగా మరో యువకుడు తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలోని తుమ్మంకోటలో బుధవారం సాయంత్రం జరిగింది. ఎస్సై శ్యామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకార గత కొద్ది రోజుల నుంచి తుమ్మరకోటలో బోర్లు వేస్తున్నారు ఈ క్రమంలో ఒక చోట బోరు వేయడం పూర్తికాగానే మరో చోటుకు వెళ్లే క్రమంలో లారీని రివర్స్ చేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి రోహిత్ (20) అక్కడికక్కడే ప్రాణాలు

విడిచాడు. రోహిత్ ఛత్తీస్‌గడ్ లోని కండంగన్ జిల్లా కలివేడుగు చెందిన వ్యక్తి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మని చందన్ తమిళనాడు రాష్ట్రానికి చెందిన వాడు.

నరసరావుపేటలో వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 32,243
మిర్చి ఎగుమతి	: 33,089
మిర్చి నిల్వ	: 10,320

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 23,500
నెం.5	9,000 - 20,000
273	17,500 - 19,000
341	9,000 - 21,500
4884	19,000 - 19,500
	నాన్ ఎసి
తేజ	9,000 - 24,300
బడిగి	13,000 - 23,000
దేవనూరు డీలక్స్	13,000 - 21,000
తాలుకాయలు	6,000 -14,000
	ఎసి
334	8,000 - 23,500
నెం.5	19,500 - 19,500
273	17,200 - 17,200
341	14,000 - 24,200
4884	19,000 - 19,500
తేజ	11,700 - 24,300
బడిగి	11,000 - 24,500
దేవనూరు డీలక్స్	16,800 - 20,500
తాలుకాయలు	6,500 -11,500

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-ఈపూరు

ఆగి ఉన్న ట్రాక్టర్ ను వేగంగా ఢీ కొట్టిన ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండ్రముట్ల గ్రామ సమీపంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడెపూడివారిపాలెం గ్రామానికి చెందిన సానికొండ గాలయ్య (65), భార్య సుబ్బాయమ్మతో ద్విచక్ర వాహనంపై వినుకొండ నుండి బోడెపూడివారిపాలెం వెళు తున్నాడు. కొండముట్ల సమీపంలో ట్రాక్టర్ ను వేగంగా ఢీ కొట్టడంతో గాలయ్య అక్కడి కక్కడే మృతి చెందాడు. సుబ్బా యమ్మకు తీవ్ర గాయాలు కాగా వినుకొండ ఆసుపత్రికి తర లించారు. ప్రమాద స్థలాన్ని ఎస్సై షేక్ మొహమ్మద్ ఫిరోజ్ పరి శీలించారు. గాలయ్య మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మృతుడు సానికొండ గాలయ్య

అత్యాచారానికి యత్నించిన యువకుణ్ణి అరెస్టు చేయలని ధర్నా

ప్రజాశక్తి-రాజుపాలెం

అత్యాచారయత్నం చేయబోయిన వ్యక్తిని అరెస్టు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజుపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉప్పలపాడుకి చెందిన యువకుడు వేల్పుల నాగేశ్వరరావు, అదే గ్రామా నికి చెందిన మహిళ ఆదివారం తన ఇంట్లోని బాత్రూంలో స్నానం చేసేందుకు వెళ్లింది. ఆమె చేతిని పట్టుకుని బయటకు లాగిన నాగేశ్వర రావు, ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. మహిళ కేకలు వేయడంతో యువకుడు అక్కడనుండి పారిపోయాడు.ఈ విషయమై బాధితురాలు రాజుపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అధికారపార్టీ నాయకుల అండ కారనంగా అతనిపై ఇంతవరకు కేసు నమోదు చేసి అరెస్టు చేయలేదని ఆరోపిస్తూ టిడిపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు నాగే శ్వరరావును దిశ చట్టం క్రింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, బాధిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-నాదెండ్ల/యడ్లపాడు

నాదెండ్ల, యడ్లపాడు-1 మండలాల్లో బూత్ లెవెల్ అధికారులతో తహశీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు, యడ్లపాడు తహశీల్దార్ వైవిబి కుటుంబరావులు బుధవారం ఆయా చోట్ల సమీక్షా సమావేశాలు నిర్వహిచారు. నూతన ఓటర్ల నమోదు, మరణిచిన వారి ఓట్ల తొల గింపు, జీరో డోర్ నెంబర్లు, పది కంటే ఎక్కువ ఓట్లు కలిగిన డోర్ నెంబర్లు వంటి మొదలైన అంశాలపై చర్చించారు. చిలకలూరిపేట ఎన్నికల అధికారి చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వ హించిన రాజ కీయపార్టీల ప్రతినిధుల సమా వేశంలోని విషయాల గురించి బిఎల్వోలకు తగు సూచనలు చేశారు. ఎన్నికల విధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, పెండింగ్ ఉన్న ప్రతి దరఖాస్తు డోర్ ఎంక్వయిరీ చేసి నివేదిక అందించాలని సూచించారు.

ఫ్యాన్సీ,కిరాణా షాపులో విద్యుద్ఘాతం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఫ్యాన్సీ కిరణా స్టోర్ తో పాటు ఇళ్ళు దగ్ధమైన ఘటన మండలంలోని మాదల గ్రామ సెంటర్లో బుధవారం చోటు చేసుకుంది. మాదల గ్రామానికి చెందిన పొట్టి శ్రీనివాసరావు గ్రామంలో ఇంట్లోనే ముందర షాపులు నిర్మించుకొని ఫ్యాన్సీ,కిరణా దుకాణం నిర్వహిస్తూ ఉంటాడు.షాపులో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో దుకాణంలో ఉన్న వస్తువులు,సరుకులు సామాగ్రి మొత్తం దగ్ధమైంది. దుకాణాన్ని అనుకుని ఉన్న ఇంటికి కూడా మంటలు వ్యాపించడంతో ఇంట్లోని వస్తువులు, బీరు వాలలో ఉన్న నగదు, బంగారం పూర్తిగా దగ్ధ మయ్యాయి. సుమారు 1 కోటి రూపాయల వరకు ఆస్థి నష్టం సంభవించినట్లు శ్రీనివాసరావు వాపోయాడు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది.

దస్తావేజు పోయినది

నేను స్వార్జితముగా విక్రయం పొందిన ఒరిజినల్ రిజిష్టరు దస్తావేజు (దస్తావేజు నెం. 4100/1983) తేది : 13-9-1983 గల దస్తావేజును తీసుకొని 04-11-2023న మాదల గ్రామం నుండి ముప్పాళ్ల గ్రామము మోటారుబైకుపై వెళ్లిన తదుపరి చూసుకోగా దస్తావేజు కనబడలేదు. విచారించినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

రాయిడి సాంబశివరావు,
తండ్రి : లింగయ్య,
మాదల గ్రామము,
సెల్ : 9490554758

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
EA. NO:12/2022, IN EA: NO 75/2019, IN.
EP No: /2023 , IN OS. NO: 76/2006
Between:-
కూనిశెట్టి వెంకట శ్రీనివాసరావు (Died) మరియు 4 గురు ఇతరులు ...D.H.R/Petitioners
And
పోలిశెట్టి కృష్ణమూర్తి (Died) మరియు 5 గురు ఇతరులు ...jdrs/Respondants.
To,
R2) పోలిశెట్టి శ్రీనివాసరావు S/o కృష్ణమూర్తి (లేట్) వ్యాపారం, C/o బొజ్జ సత్యనారాయణ, D.No 16-4-26, Opp రోడ్ బావనారుషి ఆలయం, 4వ లైన్, సంపూర్ణమ్మ ఆలయం ప్రక్కన, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.
R3) పోలిశెట్టి అనిల్ S/o కృష్ణమూర్తి (లేట్) D.No:19-8-2/B, 2వ ఫ్లోర్, ఎటుకూరి సిటీ బస్టాండ్ ఏటుకూరి రోడ్డు గుంటూరు టౌన్ & జిల్లా.
పై నెంబర్ E.A లో R2 to R3 వారులు జెడిఆర్స్ అయిన మీకు పైన తెలిపిన E.A లో నోటీసులు ఆర్డర్ చేయగా పలుమార్లు మీకు నోటీసులు పంపగా బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఇందలి DHRS/Pititioners మీకు నోటీస్ నిమిత్తం కోర్టు వారి అనుమతితో పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఆర్డర్ జారీ చేయడమైనది. సదరు E.A లో మీకు గల అభ్యంతరాలను మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ ది.17-11-2023 తేదీ లోగా మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు,నరసరావుపేట వారి సమక్షంలో వాయిదా తేదీన ఉదయం 10:30 ని.ల లోపు హాజరయ్యి తెలుపుకొనగలరు. లేని యెడల సదరు E.A మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 17 -11- 2023

దాసరి ఉదయశ్రీ,
డి హెచ్ ఆర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, 9247426929.

ప్రకటన.

నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ పబ్లికేషన్ దాఖలు పరచడమైనది. మర్లపాటి సురేంద్ర S/o చౌదరయ్య, సాకిన్, నరసరావుపేట అను ఈ క్రింద తెలిపిన వ్యక్తుల వద్ద ఋణములు పొంది తీర్చలేనందున నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఐ.పి నెం.73/2023 దాఖలు పరిచి ఉన్నాడు. 1) గంగిరెడ్డి భారతి, 2) గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, 3) బొప్పూడి సంజీవరావు, 4) బెల్లంకొండ పుల్లయ్య, 5) కొమ్మినేని నరేంద్ర, 6) షేక్ కరిముల్లా, 7) సిహెచ్ చంద్రమ్మ, 8) వి.లక్ష్మాయమ్మ, 9) కె. రమాదేవి, 10) కాళీ ప్రసన్న అనువారల వద్ద ఋణములు పొంది తీర్చలేనందున ఐపి దాఖలు పర్చి మీ నోటీసు నిమిత్తం ది. 17-11-2023 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున తెలియపర్చడమైనది.
వాయిదా తేదీ. 17-11-2023.
నరసరావుపేట
ది. 9-11-2023.

ఇట్లు.
M.P. VENKATWSWARA REDDY,
B.com,B.L
ADVOCATE & NOTARY,
NARASARAOPET,
PLANADU (Dist)-522601.

ప్రకటన

నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ పబ్లికేషన్ దాఖలు పరచడమైనది. గుండ్లపల్లి గ్రామ కాపురస్తుడు, రామాపురం మస్తాన్ వలి S/o బడేలు, ఈ క్రింద తెలిపిన వ్యక్తుల వద్ద ఋణములు పొందియున్నాడు. 1) గాలం అంజి అలియాస్ ఆంజనేయులు, 2) జనపాటి శ్రీను, 3)అడిగొప్పల లచ్చి, 4)వారాల గోవిందు, 5) ఎస్.హిమాలయ అలియాస్ రామాంజి అనువారల వద్ద ఋణములు పొంది తీర్చలేనందున శ్రీ కోర్టు వారి యందు ఐ.పి నెం. 67/2023 దాఖలు పరిచి ఉన్నాడు. సదరు ఐ.పి. 67/2023 మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 14-11-2023 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. ఉన్న వాస్తవం ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.
వాయిదా తేదీ. 14-11-2023.
నరసరావుపేట
ది. 9-11-2023.

ఇట్లు.
M.P. VENKATWSWARA REDDY,
B.com, B.L
ADVOCATE & NOTARY,
NARASARAOPET,
PLANADU (Dist)-522601.

టెండరు ప్రకటన

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలము, కట్టమూరు గ్రామములో వేంచేసియున్న శ్రీసీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు ఈ క్రింది తెల్పిన పనులకు రిజిష్టర్ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు టెండరు షెడ్యూల్సును ది.13-11-2023 నుండి ది.15-11-2023 సాయంత్రం 4 గంటల వరకు మా కార్యాలయము నందు పొందవచ్చు. టెండరు ధరాఖాస్తుతో పాటుగా టెండరు ధరావత్తును డి.డి ద్వారా గానీ, నగదు చెల్లించి రశీదును గానీ జతపరచవలెను. పూర్తిచేసిన టెండర్లు ది.16-11-2023వ తేదీన ఉదయం 12 గంటల వరకు స్వీకరించబడి, ఆదే రోజు సాయంత్రం 4 గంటలకు సీల్డు టెండర్లును కార్యనిర్వహణాధికారిచే ఈ కార్యాలయమునందు తెరవబడును. పూర్తి వివరముల కొరకు కార్యాలయము పని దినములయందు సంప్రదించగలరు.

వ నెం	పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తిచేయు కాలము
1	ప్రహరీ గోడ పున: నిర్మాణము	4,50,000/-	5,000/-	1,000/-	1 నెల

కట్టమూరు
తేది.03-11-2023

ఆర్.సూర్యనారాయణ,
కార్యనిర్వహణాధికారి

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
EA.No: 75/2019 IN. E.P: / 2023.
OS.No.76/2006.
Between:-
కూనిశెట్టి వెంకట శ్రీనివాసరావు (Died) మరియు 4 గురు ఇతరులు ...D.H.R/Petitioners
And
పోలిశెట్టి కృష్ణమూర్తి (Died) మరియు 5 గురు ఇతరులు... ...jdrs/Respondants.
To,
R2) పోలిశెట్టి శ్రీనివాసరావు S/o కృష్ణమూర్తి (లేట్) వ్యాపారం, C/o బొజ్జ సత్యనారాయణ, D.No 16-4-26, Opp రోడ్ బావనారుషి ఆలయం, 4వ లైన్, సంపూర్ణమ్మ ఆలయం ప్రక్కన, సత్తెనపల్లి పల్నాడు జిల్లా.
R3) పోలిశెట్టి అనిల్ S/o కృష్ణమూర్తి (లేట్) D.No:19-8-2/B, 2వ ఫ్లోర్, ఎటుకూరి సిటీ బస్టాండ్, ఏటుకూరి రోడ్డు, గుంటూరు టౌన్ & జిల్లా.
పై నెంబర్ E.A లో R2 to R3 వారులు జెడిఆర్స్ అయిన మీకు పైన తెలిపిన E.A లో నోటీసులు ఆర్డర్ చేయగా పలుమార్లు మీకు నోటీసులు పంపగా బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఇందలి DHRS/Pititioners మీకు నోటీస్ నిమిత్తం కోర్టు వారి అనుమతితో పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఆర్డర్ జారీ చేయడమైనది. సదరు E.A లో మీకు గల అభ్యంతరాలను మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ ది.17-11-2023 తేదీ లోగా మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నరసరావుపేట వారి సమక్షంలో వాయిదా తేదీన ఉదయం 10:30 ని.ల లోపు హాజరయ్యి తెలుపుకొనగలరు. లేని యెడల సదరు E.A మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 17 -11- 2023

దాసరి ఉదయశ్రీ,
డి హెచ్ ఆర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, 9247426929.

ప్రకటన

మండా మరియదాసు తండ్రి చినరత్నం అనే నాకు పూర్వీకుల నుండి సంక్రమించిన గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామం తాలూకు డి.నెం.595లో య.0-72శెంట్లు భూమిని గత 25 సం॥లుగా మా స్వాధీనములో వుండి మేము మాత్రమే అనుభవించుచున్నాము. సదరు భూమికి పట్టాదారు పాసుపుస్తకముల మంజూరు చేయమని మేడికొండూరు తహశీల్దారు వారికి దాఖలు పరిచియున్నాము. దీనికి ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

మండా మరియదాసు
9502249639

కోర్టు నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ వారి కోర్టులో
ఒ.యస్.నెం.44/2020
బిట్వీన్:
యారం రామిరెడ్డి ...వాది
మరియు
బూసి సాంబశివరావు ...ప్రతివాది
టు,
బూసి సాంబశివరావు, తండ్రి వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు:44సం॥లు, బి.సి.కాలని, ఈపూరు గ్రామం, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా.
పై నెంబర్ దావాలో మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక మీకు శ్రీ కోర్టువారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు పంపించమని ఆర్డర్ వేసియున్నారు. కనుక మీరు ఈ పేపరు ప్రకటన ద్వారా పంపించిన నోటీసును తీసుకొని ది.10-11-2023వ తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయముగా గాని, లేక మీ తరుపున న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని యెడల పై కేసును మీ పరోక్షమున విచారణ చేసి పరిష్కరించబడునని తెలియజేయటమైనది.
వాయిదా:10-11-2023

ఆళ్ళ మహేశ్వర రెడ్డి,
యం.ఎ., యల్.యల్.బి.,
వాది తరపు న్యాయవాది,
వినుకొండ, సెల్:8790782824.

నేడు సత్రశాలకు కలెక్టర్ రాక

ప్రజాశక్తి - రెంటచింతల

పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ గురువారం సత్రశాలలోని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద నిర్వహించే ప్రజాభిప్రాయ వేదికలో పాల్గొననున్నట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఎన్ రాజు తెలిపారు. ఫ్యాక్టరీ విస్తరణలో భాగంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే నిమిత్తం ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నారు, అలాగే కాలుష్యానికి సంబంధించి ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఏర్పడ్డాయా అనేదానిపై సమాచారం సేకరించినున్నారు. ఇక్కడ 2006 జూన్ 18 నుంచి ప్రతి రోజు 4 టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతుంది గురజాల ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి తహశీల్దార్ పుల్లారావు తో పాటు పొల్యూషన్ అధికారులు రానున్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు కెబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థి వై.మల్లికార్జున

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన మండల కేంద్రం అచ్చంపేట ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసెటీ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి కుస్తీ పోటీలలో అండర్ 19 విభాగంలో తమ కళాశాల విద్యార్థి ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కాసు బ్రహ్మానందరెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ వెంకట శివ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థి వై.మల్లికార్జున్ 60 కేజీల విభాగంలో (గ్రీకో రోమన్ స్టైల్) ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై తమకు గర్వకారణంగా ఉందన్నారు.కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మల్లికార్జున ను ఘనంగా సత్కరించారు.కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మల్లికార్జునను ప్రత్యేకంగా అభినందించారని ప్రిన్సిపాల్ తెలిపారు.మల్లికార్జున కు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ నాగిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఎం వినీల్‌లు అభినందించారు.

బాస్కెట్ బాల్ పోటీల్లో 'వాగ్దేవి' విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 6,7 తేదీలలో గుంటూరు జిల్లా చోడవరం ఆర్‌విఆర్ అండ్ జె. సి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం కళాశాల మహిళల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలలో తమ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ చాటి తృతీయ స్థానం సాధించారని వాగ్దేవి డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ చాటిన తమ కళాశాల విద్యార్థినిలు డి.అమూల్య, టి. త్రివేణి, కెవి కృష్ణవేణి, కె.భాగ్యలక్ష్మి, వి.అనూష, పి.సాయి లక్ష్మి, ఆర్.వాణి కోటేశ్వరమ్మ, టి.భారతి లను అభినందించినట్లు తెలిపారు. మహిళల విభాగంలో మొత్తం 8 జట్లు పాల్గొనగా తమ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించడం పట్ల తమకు గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థినీ లు తమ దైనందిన జీవితంలో విద్యతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు సూచించారు.ప్రతిభ చాటిన విద్యార్థినులను కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఎస్ సురేష్‌బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణ కిషోర్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ షేక్ కొండపల్లి బాజీ అభినందించారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయి వేటకరణ, కడప ఉక్కు సాధన , సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటర్, డిగ్రీలలో పెరిగిన ఫీజులు తగ్గిం చాలని, నిత్యావసర వస్తువుల ధరలకు అనుకూలంగా హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని కోరుతూ విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన బంద్ పల్నాడు జిల్లాలో విజయవంతమైంది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు మూసి వేశారు. జిల్లాలోని, మాచర్ల, పిడుగురాళ్ల, దాచేపల్లి, పెద్దకర్లపాడు , చిన్న గార్లపాడు, బ్రాహ్మణపల్లి, తుమ్మల చెరువు, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట, కోసూరు వివిధ మండలాల్లో అన్ని విద్యా సంస్థలు బంద్ సందర్భంగా మూసి వేశారు. ఈ బంద్‌ను అడ్డుకోవా లని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై పోలీ సులు ద్వారా నిర్బంధం చేయాలని ప్రయత్నించిన్నప్పటికీ విద్యార్థి, యువజన సం ఘాలు ఎక్కడా వెనక్కి తగ్గకుండా బంద్ విజయవంతం చేశామని పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.సాయి కుమార్ పేర్కొ న్నారు.ఎస్.ఎఫ్.ఐ, డి.వై. ఎఫ్.ఐ, విద్యార్థి, యువజన సంఘాలు బంద్‌లో పాల్గొ న్నాయి. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఇ.ఆంజనేయ రాజు, ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు, జిల్లా నాయ కులు మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నేత బండ్ల మహేష్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఉపా ధ్యక్షులు కె జ్యోతిష్‌కుమార్, వినుకొండ పట్టణ కార్యదర్శి చైతన్యకుమార్, నరేష్, దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా జరిగిందని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు నర్రా కిషోర్ తెలిపారు. సంఘీభావంగా బంధు విజయవంతం చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అధ్యక్షుడు సాగర్ , పల్నాడు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్, వినుకొండ మండల కార్యదర్శి మాదినేని లక్ష్మణ్, అధ్యక్షుడు శశి, టిఎన్ఎస్ఎఫ్ నాయ కులు సంతోష్, శ్రీకాంత్, గోపాల్, జగదీష్, నాగేంద్ర, బ్రహ్మం, మాలిక్ ఏఐ ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ జూనియర్ కాలేజీలో కూడా బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సిహెచ్ పుల్లారావు విద్యార్థులు చిరంజీవి, సాదిక్ వెంకట సాయి,ఎం సుభాని, ఎం ఎస్ కె మస్తాన్వలి, రాజేష్ బాబు, అజయ్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

సిపిఐ , యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయిం చారు. ఈ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా గోపి, నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విభజన హామీల ప్రకారం ప్రభుత్వ రంగంలో నిర్మిం చాల్సిన కడప ఉక్కు పరిశ్రమను ప్రైవేటు రం గంలో నిర్మించటం రాష్టానికి పాల కులు చేస్తున్న ద్రోహం అన్నారు. కార్య కమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పర ఉదయ శంకర్ , అబ్దుల్ రహీం, హాలీ, శివాజీ, గోపి , వెంకట్రావు , నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పిడుగురాళ్ళ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బయటకు వస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మాచర్లలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు రాజు

వినుకొండలో..

పెదకూరపాడులో..

సామాన్యుడికి చేరువలో చట్టం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

మనిషి నిద్ర లేచిన మొదలు నిద్రపోయే వరకూ, తల్లి గర్భంలో ఉన్న స్థితి నుండి మరణించే వరకూ చట్టం మన వెంటే ఉంటుంది. అన్ని వేళలా మనల్ని అంటినట్టు ఉన్నా మన దేశంలో చాలా మందికి చట్టానికి సంబంధించిన అంశాలు, ప్రజలకు లభించే హక్కులపై సరైన అవగాహన లేదు. దీని వల్ల అనేక ఇబ్బందులు, అన్యాయాలు, దోపిడీలకు గురవుతున్న సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో రాజ్యాంగంలో 39 ఎ అధికరణంలో పేదలకు ఉచిత న్యాయసహాయం అనే అంశం పొందుపరిచారు. ఆర్టికల్ 39 ఎ ప్రకారం న్యాయ సేవాధికార చట్టాన్ని1987లో అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.ఎం.భగవతి అధ్యక్షతన ఇతర సుప్రీం కోర్టు న్యాయమూర్తుల కృషితో పార్లమెంట్‌లో చట్టం కోసం ప్రవేశ పెట్టారు. అనంతరం 1995 నవంబర్ 9న ఈ చట్టం అమల్లోకి వచ్చింది. అప్పటి నుండి ఆరోజును న్యాసేవాధికార దినోత్సవంగా జరుపుకుంటున్నాము.

ప్రజలలో పెరుగుతున్న న్యాయ అవగాహన

న్యాయసేవాధికార చట్టం అమలులోకి వచ్చిన తర్వాత దేశంలో ప్రజలకు న్యాయపరమైన అంశాలపై అవగాహన పెరుగుతుంది. అందుకు సుప్రీం కోర్టు నుండి కింది స్థాయి న్యాయస్థానాల వరకూ కమిటీ ఏర్పాటు చేసి, న్యాయ సేవలను సామాన్యులకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈ చట్టం అమలుకు మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకూ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలను సుప్రీం కోర్టు నుండి స్థానిక కోర్టు వరకూ ఆయా న్యాయమూర్తులు పర్యవేక్షిస్తూ ఉంటారు. న్యాయసేవాధికార సంస్థ ముఖ్యంగా మూడు అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుంది. న్యాయసేవాధికార సంస్థ పేదలకు ఉచిత న్యాయసహాయం అందించటం, న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయటం, మూడు లోక్ అదాలత్‌లు నిర్వహిస్తుంది. కక్షిదారులు తమ సమస్యలను లోక్ అదాలత్ ద్వారా సామరస్యపూర్వకంగా కేసులను పరిష్కరించుకుంటున్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే ఆ తీర్పునకు చట్టబద్దత కల్పించారు. దీంతోపాటు ఆ తీర్పుపై ఉన్నత

జనవరి నుండి అక్టోబర్ వరకూ అందించిన సేవలు ...

నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లు	3
స్పెషల్ జాతీయ లోక్ అదాలత్‌లు	3
చెక్ బౌన్స్ కేసులు	401
సివిల్ కేసులు, బ్యాంకు కేసులు	772
మోటారు యాక్సిడెంట్ బీమా కేసులు	503
కుటుంబ, గృహ హింస కేసులు	294
విద్యుత్ సంబంధిత కేసులు	76
ప్రీలిటిగేషన్ కేసులు	599
మొత్తం కేసులు	17,662

న్యాయస్థానానికి వెళ్లే అవకాశం లేదు. మరోవైపు పలు రకాలుగా న్యాయసహాయం దొరకక ఇబ్బంది పడుతున్న వివిధ బలహీన వర్గాల వారికి, ఆర్థిక స్థోమత లేనివారికి ఈ చట్టం ద్వారా ఉచితంగా న్యాయసహాయం అందిస్తున్నారు. ఈ చట్టాన్ని ఉపయోగించుకున్న వారు కోర్టు ఫీజులు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. వీటితోపాటు సమస్యను ముందుగా పరిశీలించి, ప్రీలిటిగేషన్ ద్వారా కేసును రాజీ మార్గంలో పరిష్కరించటానికి కృషి చేస్తుంది.

గుంటూరు న్యాయసేవాధికార సంస్థ కృషి

జిల్లా స్థాయిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్‌గా, కార్యదర్శిగా సీనియర్ సివిల్ జడ్జి ఉంటారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పార్థ సారధి కృషి ఫలితంగా రెవెన్యూ శాఖకు చెందిన భూవివాదాలు,వినియోగ దారులకు చెందిన కేసులు, సర్వీసు, ట్రాఫిక్, పారిశ్రామిక, అటవీశాఖ, టెలీఫోన్, మున్సిపల్ కార్పొరేషన్, స్వల్ప క్రిమినల్ కేసులు, రాజీ పడతగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటారు యాక్సిడెంట్ కేసులు జనవరి నుండి అక్టోబర్ వరకూ ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేసి, రాష్ట్రంలోనే జిల్లాను ముందంజలో ఉంచారు. పరిష్కరించిన కేసులకు సంబంధించి రూ.109,28,87, 2015 లబ్ధి జరిగింది.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధి

ప్రజాసమస్యల పరిష్కరించాలని సిపిఎం పాదయాత్ర

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో లోని సుందరయ్య కాలనీ ,డ్రైవర్స్ కాలనీ, రసూల్ పేట, శ్రీనివాస్ కాలనీ ,బ్రహ్మానంద రెడ్డి కాలనీ, గాంధీనగర్ , ఎస్టి కాలనీ ,రైల్వే స్టేషన్ రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల అధ్యక్షులు తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక సమస్యలు పాదయాత్ర బృందం దృష్టికి ప్రజలు తీసుకొచ్చారని సుందరయ్య కాలనీ, జగజ్జీవన్ రావు కాలనీ ,ఆదర్శ కాలనీ ఇతర తదితర శివారు కాలనీలకు పట్టాలు ఇవ్వాలని, సీసీ రోడ్లు వేయాలని వీధిలైట్లు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని , డిపాజిట్ కట్టిన వారందరికీ ఇంటింటికి మంచినీళ్లు ఇవ్వాలని ,వీధిలైట్లు ఇవ్వాలని వారు పాదయాత్ర దష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్ కాలనీ, బ్రహ్మానంద రెడ్డి కాలనీ, గాంధీనగర్ ఎస్టి కాలనీలో వాసులు నిత్యావసర ధరల విపరీతంగా పెరిగిపోయాయని , పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారన్నారు. గ్యాస్ ధరలు, విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు విపరీతంగా పెరిగాయని ,వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజాభరి కార్యక్రమం సందర్భంగా ఈ నెల 15వ తేదీ విజయవాడలో బహిరంగ సభ జరుగు తుందని ప్రజలందరూ తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. సిపిఎం నాయకులు బి. వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు,కోటిరెడ్డి, ఎస్.కె హుస్సేన్, జి. గోవిందు, డి. చెన్నకేశవులు, కె.సీతారామయ్య, డి. మనీ,బి.వెంకటేశ్వర్లు, షేక్ భీభీలీ పాల్గొన్నారు.

గుంటూరులో

పెదనందిపాడులో

మూతపడ్డ విద్యాసంస్థలు

ఉక్కు ఫ్యాక్టరీల కోసం విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి-గుంటూరు

విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, కడప ఉక్కు ఏర్పాటు కోసం బుధవారం విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతం అయ్యింది. విద్యార్థుల నుండి బంద్‌కు అనూహ్య స్పందన వచ్చింది. దాదాపు చాలా వరకూ ప్రైవేటు యాజమాన్యాలు ముందురోజే సెలువు ప్రకటించాయి. కాగా అనేక ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యా సంస్థలను సంఘాల నాయకులు బంద్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ తదితర సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో జెండాలు చేతబూని బంద్‌లో పాల్గొన్నారు. స్థానిక హిందూ కాలేజి, ప్రభుత్వ ఉమెన్స్ కాలేజి, ఏసీ కాలేజి, బిహెచ్, గురవయ్య తదితర విద్యా సంస్థలను నాయకులు బంద్ చేయించారు. ఏటి అగ్రహారంలోని మున్సిపల్ హైస్కూల్లో బంద్ చేయిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నగర అధ్యక్షులు సి.నరసింహాను పోలీసులు అదుపులోకి తీసుకొని కొద్దిసేపటి తర్వాత విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం 32 మంది ప్రాణత్యాగం చేశారని, ప్రస్తుతం లక్షల మందికి ఉపాధి కల్పిస్తుందన్నారు. ప్లాంట్ అభివృద్ధికి ఎలాంటి చర్యలూ తీసుకోని కేంద్ర ప్రభుత్వం ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తుందని విమర్శించారు. విభజన హామీలలో భాగంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లవుతున్నా ఇంత వరకూ ఏర్పాటు చేయలేదన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పన ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే సాధ్యం

పొన్నూరు మండలంలో బంద్ చేయిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అవుతుందన్నారు. కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయటం చేతగాని కేంద్రం ఉన్న పరిశ్రమలను తెగనమ్మటానికి పూనుకుందని మండిపడ్డారు. విశాఖ ఉక్కు జోలికొస్తే చూస్తు ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాయలసీమ ప్రాంతంలో కడప ఉక్కు ఏర్పాటు చేస్తే ఆప్రాంత యువతకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్‌కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్‌జీ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, వలి, ఎన్ఎస్‌యుఐ నాయకులు కరీం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సుచరిత, నగర కార్యదర్శి సమీర్, నాయకులు ఆరిఫా, శ్రీలక్ష్మీ, భగత్‌సింగ్, హర్ష, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని విద్యాసంస్థలను ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎప్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పి.మున్నా మాట్లాడారు. మంగళగిరిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ పాఠశాలు, ఎయిడెడ్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అష్రఫ్, సందీప్, రోఫా, వీరేంద్ర, ఎఐఎస్ఎఫ్ నాయకులు అజయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు బంద్ చేయించారు. ఎస్ఎఫ్ఐ పొన్నూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జావీద్, జమీర్ మాట్లాడారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే ఫకీర్, హర్షవర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్, పవన్, బాష, అబ్దుల్, సాహిల్ పాల్గొన్నారు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండల కేంద్రమైన పెదనందిపాడుతోపాటు అన్నపర్రు, పాలపర్రు తదితర గ్రామాల్లోని పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు బంద్ చేయించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్, అర్జున్ మాట్లాడారు. అభి, రమేష్, సాయిరాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

18 డివిజన్‌లో అభివృద్ధి పనుల తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో జాప్యం జరగకుండా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్‌లోని రామనామ క్షేత్రం నుండి అచ్చయ్య దాబా సెంటర్ వరకు సుమారు రూ.80 లక్షలతో జిఎంసి నిర్మిస్తున్న సిసి డ్రెయిన్లు, రోడ్డు నిర్మాణ పనులను మేయర్ బుధవారం తనిఖీ చేశారు. నగరంలో రోడ్లు, డ్రెయిన్ల

నిర్మాణ పనులకు టెండర్ పొందిన కాంట్రాక్టర్లు నిర్దేశిత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రతిపాడు నియోజకవర్గాల పరిధిలో సుమారు రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. పనులు నిర్వహించే ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పరిశీలనలో కార్పొరేటర్లు ఎన్.వెంకటరమణ, జి.నాగరంగమణి రమేష్, డిఇఇ రమేష్‌బాబు, ఎఇ రాంబాబు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్రం మంగళగిరి పట్టణానికి గురువారం సాయంత్రం 6 గంటలకు రానున్న నేపథ్యంలో ఈ సందర్భంగా నిర్వహించే సభను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య కోరారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని పార్క్‌రోడ్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల 15వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, నాయకులు ఎం.బాలాజీ, కె.ఏడుకొండలు, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రకాష్‌నగర్, సీతానగరం, మహానాడు తదితర ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు బి.దుర్గారావు పాల్గొన్నారు. ఉండవల్లిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఎస్.ఇమ్మానుయేలురాజు, యు.పార్థసారధి, బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేయడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. జిల్లా నాయకులు బి.శ్రీనివాసరావు, మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, నాయకులు జి.వి రావు, సిహెచ్ మల్లి పాల్గొన్నారు.

ఫిరంగిపురం మండలం, ఉండవల్లిలో ప్రచారాలు

బాధ్యతలు చేపట్టిన నిర్మలకుమార్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటిఎంసి) నూతన కమిషనర్‌గా నిర్మల కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు అడిషనల్ కమిషనర్ కె.హేమమాలిని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జిఎంసి అదనపు కమిషనర్‌గా లక్ష్మీ శివజ్యోతి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా లక్ష్మీ శివజ్యోతి బుధవారం భాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ల బదిలీలో భాగంగా బాపట్ల డిఆర్‌ఓగా పనిచేస్తున్న లక్ష్మీ శివజ్యోతిని జిఎంసి అదనపు కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం శివజ్యోతి నగర కమిషనర్ కీర్తి చేకూరిని మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందించి విధుల్లో చేరారు.

నల్లపాడు సిఐగా రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నల్లపాడు పోలీస్ స్టేషన్ సిఐగా రాంబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సిఐ బత్తుల శ్రీనివాసరావును రేంజి ఐజి పాలరాజ్ విఆర్‌కు పంపారు. సిఐ శ్రీనివాసరావు పనితీరుపై పలు ఫిర్యాదులు రావడంతో అధికారులు విఆర్‌కు పంపినట్టు తెలిసింది.

విద్యుత్ వినియోగదార్లకు రూ.8.89 లక్షల జరిమానా

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండల పరిధిలోని విద్యుత్ సర్వీసులను బుధవారం ఆ శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ సిబ్బంది 41 బృందాలుగా, విజిలెన్స్ సిబ్బంది నాలుగు బృందాలుగా తనిఖీల్లో పాల్గొన్నట్లు విద్యుత్ శాఖ బాపట్ల ఈఈ జి.ఆంజనేయులు తెలిపారు. 2658 సర్వీసులు తనిఖీ చేయగా విద్యుత్ చౌర్యానికి సంబంధించి 2 కేసులను గుర్తించి రూ.లక్షన్నర జరిమానా విధించామని, అదనపు లోడ్ కింద 121 సర్వీసులను గుర్తించి రూ.7,04,000, మాల్ ప్రాక్టీస్‌కు సంబంధించి 2 కేసులకు గాను రూ.30 వేలు, బ్యాక్ బిల్లింగ్‌కు సంబంధించి 1 కేసుకు రూ.5 వేలు, మొత్తం రూ.8.89 లక్షల జరిమానా విధించామని వివరించారు. తనిఖీల్లో గుంటూరు విద్యుత్ విజిలెన్స్ ఈఈ కె.వి.యల్.యన్.మూర్తి, డిప్యూటీ ఈఈలు పి.వి.ఆర్.మల్లికార్జునరావు, ఎం.శ్రీనివాసరావు, పెదనందిపాడు ఎఇ బి.వీరాంజనేయులు పాల్గొన్నారు.

11న బతుకు వర్ణం సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

బొమ్మ ఉమామహేశ్వరరెడ్డి రచించిన వచన కవితా సంపుటి 'బతుకు వర్ణం' ఆవిష్కరణ సభ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 11న సాయంత్రం 6 గంటలకు స్థానిక బ్రాడీపేటలోని హోటల్ సింధూరి సమావేశ మందిరంలో జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ఎస్.ఎంసుభాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారని, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పుస్తకావిష్కరణ చేస్తారని పేర్కొన్నారు. ఆత్మీయ అతిథులుగా ఆరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రమ్య భారతి సాహిత్య పత్రిక సంపాదకులు చెలపాక ప్రకాష్, పద్మజ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కనిగల్ల్పుల కృష్ణమోహన్, సోషలిస్ట్ నాయకులు మోదుగుల పాపిరెడ్డి పాల్గొంటారని తెలిపారు.

తెలుగు రాష్ట్రాల సరిహద్దులు వద్ద పటిష్ట నిఘా

పల్నాడు, నల్గొండ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల జరగనున్న నేపథ్యంలో అంతర్ జిల్లా, అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ నగదు, మద్యం ఇతర వస్తువుల అక్రమ రవాణాను నిరోధించే నిమిత్తం బుధవార సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఎల్.శివ శంకర్, ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డితో కలిసి పెన్నా సిమెంట్స్ సమావేశ మందిరంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వికర్ణన్, ఎస్పీ అపూర్వరావుతో ఈ సమావేశం నిర్వహించారు. నిబంధనలను అతిక్రమించి అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువులు రవాణా జరగకుండా ఉండే విధంగా నిరంతర నిఘాను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. పల్నాడు జిల్లా సరిహద్దులో ఉన్న సూర్యాపేట, తెలంగాణ జిల్లా నల్గొండ జిల్లాలకు రాకపోకలు సాగించే పోలీసు శాఖకు సంబంధించి 9 చెక్‌పోస్టులు, ఎక్సైజ్ శాఖకు సంబంధించి రెండు చెక్‌పోస్టులు, అటవీ,రవాణా శాఖకు సంబంధించిన చెక్‌పోస్ట్ ఒక్కొక్కటి చొప్పున ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ పొందుగల ,వడపల్లి వద్ద చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. అక్కడి సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు.

సమావేశంలో నల్గొండ, పల్నాడు జిల్లాల కలెక్టర్ లు, ఎస్పీలు

పల్నాడు ఎస్పీని కలిసిన ఎస్ఐలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాధారణ బదిలీలలో భాగంగా బండ్లమోటు ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చెన్నకేశవులు, అదే విధంగా పిడుగురాళ్ళ పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన బివి. కృష్ణారావులు బుధవారం పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. సమర్ధవతంగా విధులు నిర్వహిం చాలని, ప్రజల రక్షణ మరియు భద్రత కొరకు కషి చేయా లని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడాలని ఎస్పీ సూచించారు

విద్యార్థులకు కథా రచనలో పోటీలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పెద్దకూరపాడు మండల స్థాయిలో కథల పోటీలను నిర్వహిస్తుందని సమన్వయ కర్త డి.వినోద్ తెలిపారు. 9వతేదీ గురువారం ఉదయం 10గంటలకు పెదకూరపాడు లోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో కథ చెప్పండి, కథ రాయండి రెండు విభాగాలుగా పోటీలు ఉంటాయన్నారు. ఉన్నత పాఠశాల, కళాశాల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు నవంబరు 14న జరిగే సభలో విలువైన పుస్తకాలు బహుమతిగా అరసం నాయకులు అందిస్తారన్నారు.

బ్రాహ్మణపల్లి విఆర్ఒపై చర్యలు తీసుకోవాలని పజాసంఘాల ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి పంచాయతి లోని జలాల పాలెం గ్రామ రెవిన్యూ అధికారి నాగ రాజు ప్రభుత్వ భూములు ఆక్రమణదారులకు మద్దతుగా ఉంటూ, పట్టా భూములు రికార్డులు తారుమారు చేస్తూ అక్ర మాలకు పాల్ప డుతున్నా డని, నాగరాజుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఒ ఎం. శేషిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 68, 86 బి, చెరువు పోరంబోకు భూమిలో నాగరాజు బంధువులు ఇళ్ల నిర్మించారని చెప్పారు.పట్టా భూముల యజమానుల కు రక్షణ కల్పించాలని ప్రభుత్వ భూములను కాపాడ లన్నారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వైవి వెంకటేశ్వరరావు, పిడిఎం పల్నాడు జిల్లా అధ్యక్షులు మస్తాన్వలి, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, జై భీమ్ భారత పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గోదా జాన్ పాల్, భారత బచావో పల్నాడు జిల్లా అధ్యక్షులు వి.కోటా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా బుడగల సుబ్బారావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా సత్తెనపల్లికి చెందిన బుడగ సుబ్బారావు నియామకం మయ్యారు.ఈ మేరకు బుధవారం సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ చొరవతో ఈ నియామకం చేశారని ఈ సందర్భంగా వారికి, జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులుకు సుబ్బారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పార్టీ పట్ల చిత్తశుద్ధితో, అంకిత భావంతో,పార్టీ అభివృద్ధికి పాటు పడతానని చెప్పారు.

సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-నకరికల్లు

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడ లక్ష్యమని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని నకరికల్లులో రెండు సచివాలయాలు రెండు రైతు భరోసా కేంద్రాలు, చల్లగుండ్లలో సచివాలయం, వెల్నెస్ సెంటర్, చాగల్లులో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నేస్ సెంటర్లను నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అన్నారు.ఆయా కార్యక్రమాల్లో వైసిపి మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, ఎంపిపి ఎం. అనురాధ, మండల ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ పరస అంజమ్మ, తహాశీల్దార్ కె.నగేష్, ఎంపిడిఒ బండి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖాధికారి దేవదాస్ పాల్గొన్నారు.

నకరికలుల్లో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న అంబటి రాంబాబు, శ్రీకృష్ణదేవరాయలు

మాచవరం 'జగనన్నకు చెబుదాం'కు 45 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం మాచవరం లో బుధవారం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మాచవరం మండల ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రాలను అందజేశారు.కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు రాగా, భూ సంబంధ, అనుబంధ విషయాలపై అధికంగా ఉన్నాయని కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం ,గుంటూరు వంటి మహా నగరాలలో జరిగే అరుదైన శస్త్ర చికిత్సను తమ హాస్పిటల్ లో విజయవంతంగా నిర్వహించామని కొండవీడు ముక్కు చెవి గొంతు హాస్పిటల్ అధినేత రెడ్ క్రాస్ పల్నాడు జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. శ్వాస ద్వారం సరిగ్గా పని చేయక శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణానికి చెందిన 40 ఏళ్ల మహిళ ఈ నెల 2న తమను సంప్రదించడం జరిగిందన్నారు. మహిళకు ఎండస్కోపీ పరీక్షలు చేయగా గొంతుకు రెండు వైపులా శ్వాస ద్వారం గట్టిగా ఉండడం వలన సమస్య తలెత్తినట్లు గుర్తించామన్నారు. దీని వలన శ్వాస తీసుకునే సమయంలో ఉబ్బుగా రావాల్సిన శ్వాస ద్వారం గట్టిగా ఉండడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతూ తమ హాస్పిటల్ కి వచ్చిన మహిళకు అత్యవసర వైద్య విభా గంలో శ్వాస నాళానికి సంబంధించిన శస్త్ర చికిత్స ద్వారా శ్వాస ద్వారాన్ని పెద్దదిగా చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్యంగా ఉందన్నారు. ఇటు వంటి సమస్యలు చాలా అరుదుగా వస్తుం టాయని వైద్య పరిభాషలో బైలేట్రల్ ఓకర్కార్డ్ ప్లాసి అంటారన్నారు. ఇటువంటి అరుదైన శస్త్ర తమ హాస్పిటల్‌లో విజయవంతంగా పూర్తి చేయడం తమకు ఎంతో గర్వంగా ఉందని డాక్టర్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.



గట్టిపడిన శ్వాస నాళ చిత్రం

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను పెంచండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను పెంచాలని రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త అక్బర్ అలీ సూచించారు.ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త అక్బర్ ఆలీ జిల్లా సమన్వయకర్త ఏ.సీ. హుస్సేన్, కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి బుధవారం సందర్శించారు. అక్బర్ అలీ మాట్లాడుతూ బడి బయట ఉన్న విద్యా ర్థులు, చదువు మానేసిన విద్యార్థులు చదువుకునే వారు ఓపెన్ స్కూల్ ద్వారా అవకాశం ఉందని్ని చదువుపై ఆసక్తి , అర్హత కలిగిన వారం దరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయులు ఎన్‌సాంబయ్య, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు జి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

పల్నాడు బస్టాండ్, సత్తెనపల్లి బైపాస్ రోడ్డులో తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో పలు ప్రాంతాల్లో కలెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం పర్య టించారు. పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా పల్నాడు బస్టాండ్, సత్తెనపల్లి బైపాస్ రోడ్డులోని రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని ఆదేశించారు. కార్యక్రమంలో నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు, డిఇ ఓలేటి శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

దొడ్లేరులో రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి- క్రోసూరు

పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల తీరుతోంది. అమరావతి - బెల్లంకొండ డబుల్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జూన్ నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. అప్పటి నుంచి రోడ్డు పనులు జెట్ స్పీడ్ లో జరుగుతున్నాయి. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో సిమెంట్ రోడ్డు వేయడం మొదలు పెట్టారు. 33 అడుగుల వెడల్పుతో సిమెంట్ వేసే పనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ దొడ్లేరులో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ నెల 10వ తేదీన సామాజిక సాధికార యాత్ర జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపైమండల ముఖ్య నాయకులతో పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు ధరణికోట జేబీ గార్డెన్స్ నుంచి బస్సుయాత్ర ప్రారంభమవు తుందన్నారు.

16న వైస్ ఎంపిపి ఎన్నిక

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండల పరిషత్ ఉప ఎంపిపి ఎన్నిక ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వై మహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేశారు అన్నారు ప్రత్యక్షంగా చేతులెత్తే పద్ధతిలో ఈ ఎన్నిక జరుగుతుందన్నారు. మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందరూ ఏకగ్రీవమే వీళ్లంతా వైసిపికి చెందిన వారే. గత నెలలో ఉప ఎంపీపీ పదవికి మాచర్ల అచ్చమ్మ రాజీనామా చేశారు ఇప్పుడు ఆ స్థానాన్ని రెంటచింతల ఐదో ఎంపీటీసీ పి.సంపూర్ణమ్మ భర్తీ చేయనున్నారు.

వేతనాలు అందక.. అప్పులైనా పుట్టక

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. ఏ.పి.గ్రామ పంచాయితీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. సమావేశానికి కె.సుబ్బారావు అధ్యక్షత వహించగా నేతాజి మాట్లాడుతూ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు నెలల తరబడి జీతాలు అందక, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పండుగలు, పిల్లల చదువులు, ఇతర అవసరాలకు అప్పులు కూడా దొరకడం లేదని చెప్పారు. ఫిరంగిపురం లాంటి పంచాయతీల్లో ఏడు నెలలుగా జీతాలు చెల్లించలేదని, కార్మికుల బాధను అర్థం చేసుకొని జీతాలు చెల్లించేందుకు వెంటనే తగు ఏర్పాట్లు చేయాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న తరుణంలో గత మూడు నాలుగేళ్లుగా జీతాలు పెంచకపోతే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. ఏటా కనీసం 10 శాతం చొప్పున కార్మికుల జీతాలు పెంచాలన్నారు. యూనిఫాం, సబ్బులు, నూనె, గుర్తింపు కార్డులు తదితర సౌకర్యాల అమలు కోసం కూడా కార్మికులు దేబిరించాల్సిన పరిస్థితులు నెలకొనడం శోచనీయమన్నారు. అధికారులు జోక్యం చేసుకొని అన్ని పంచాయతీల్లో కనీస సౌకర్యాలు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశం అనంతరం జిల్లా పంచాయితీ అధికారి, డివిజనల్ పంచాయితీ అధికారి కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీరాములు, మానిక్యారావు, పుల్లయ్య పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలివ్వడంతోపాటు కనీస వేతనం చేయాలి : సిఐటియు

సమస్యలపై కార్యదర్శులతో చర్చలు

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస మేతను ఇవ్వాలని కోరుతూ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం పెదకాకాని పంచాయతీ కార్యాలయంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లకు ఇస్తున్న రూ.6 వేలు కుటుంబ పోషణకు ఏమాత్రమూ సరిపోవని, నిత్యాసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటికి అనుగుణంగా జీతాలు ఇవ్వాలని కోరారు. సబ్బులు, నూనె, యూనిఫామ్, మాస్కులు ఇవ్వాలని, పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీల నిర్వహణ తీరు సరిగా లేదని, జీతాలు పెంచాలని గ్రీన్ అంబాసిడర్లు అడుగుతుంటే బెదిరిస్తున్నారని అన్నారు. విధుల్లో ఉన్న కార్మికులకు ప్రమాదం జరిగాన పట్టించుకోవడం లేదని, దీనిపై ప్రభుత్వమే బాధ్యత వహించి బాధిత కుటుంబాన్ని అదుకోవాలని కోరారు. పెదకాకాని, వెనిగండ్ల, తక్కెళ్లపాడు, ఉప్పలపాడు పంచాయతీల్లో కార్యదర్శులు లేరని, మూడు పంచాయతీలకు కలిపి ఒక ఇన్చార్జీలు మాత్రమే ఉన్నారని, సమస్యలు చెప్పటానికి వెళితే అధికారులు అందుబాటులో ఉండటం లేదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి కె.సుబ్బారావు, ఆదిలక్ష్మి, రాజకుమారి, మార్తమ్మ, మరియమ్మ, సుజాత, రామస్వామి పాల్గొన్నారు.

నీటి నిల్వలపై దోమల మందు చల్లిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి

ప్రజాశక్తి-తెనాలి : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఖాళీ స్థలాల యజమానులు ఆ ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. పురపాలక ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం 29వ వార్డు సుల్తానాబాద్‌లోని స్లమ్ ఏరియా వడ్డెర కాలనీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. దోమల నివారణకు ఖాళీ నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేయటం, యాంటీ లార్వా ఆయిల్స్ స్ప్రే చేయించారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమావత్ కవితాబాయ్, శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఎ.రామచంద్రరావు, వై.అనుపమ, వై.లక్ష్మినారాయణ, సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ పి.రాజ్ కుమార్, శానిటేషన్ సెక్రెటరీలు పి.బాలవీర నగేష్, కె.ఉదయ్‌కిరణ్, డి.మురళీధర్, శానిటరి మేస్త్రీ డి.రాజేష్, నగర దీపిక ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య బలోపేతానికే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

ప్రజాశక్తి-తెనాలి : ప్రాథమిక విద్య బలోపేతం లక్ష్యంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి మేకల లక్ష్మీనారాయణ చెప్పారు. స్థానిక చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ హెచ్ఎంలకు ఒక్కరోజు ఓరియంటేషన్ నిర్వహించారు. ఎంఇఒలు ఎం.లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను తరచూ కాంప్లెక్స్ హెచ్ఎంలు పరిశీలించాలన్నారు. ఉపాధ్యాయుల హాజరు నమోదు, బోధన అభ్యసన సామగ్రి, ప్రాజెక్టులు పరిశీలించాలన్నారు. తరగతి గది అనుభవాల ఆవిష్కరణలను పంచుకోవ డానికి స్కూల్ కాంప్లెక్సు ఉపయోగపడతాయని వాటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా హెచ్ఎం బాధ్యత వహించాలని చెప్పారు.

అందినకాడికి దోచుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి

వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త సురేష్‌కుమార్

ప్రజాశక్తి - తాడికొండ

నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి అవినీతిమయంగా మార్చారని, అందినకాడికి దోపిడీకి తెగబడి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించించారని వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ధ్వజమెత్తారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు తాడికొండ నియోజకవర్గంలో 'వై నీడ్ ఏపీ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ తెలిపారు. ఫిరంగిపురం, మేడికొండూరు, తాడికొండ, తుళ్లూరు మండలాల్లోని సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సచివాలయం పరిధిలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను చూపుతామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామన్నారు. పార్టీ మండల అధ్యక్షులు గ్రామంలో నిద్రిస్తారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను 95 శాతం నెరవేర్చారన్నారు. రెండవ విడతలో తాడికొండ నియోజకవర్గంలో బస్సు యాత్ర జరుగుతుందని చెప్పారు. ఆయనవెంట నాయకులు బి.వెంకటేశ్వరరెడ్డి, కె.శేషగిరిరావు, కె.సిద్దయ్య, ఎం.రాజేష్, టి.వెంకటరెడ్డి, అబ్బాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వైసిపి నాయకుల దోపిడి : నరేంద్ర

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

అభివృద్ధి పనులు వైసిపి నాయకుల దోపిడీకి కేంద్రాలయ్యాయని మాజీ ఎమ్మెల్యే డి.నరేంద్రకుమార్ ఆరోపించారు. ఈ మేరకు పొన్నూరు పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి అవి నాసిరకంగా ఉన్నాయని ఆరోపించారు. 26 వ వార్డులో 6 నెల క్రితం డ్రెయినేజీ నిర్మాణం చేపట్టగా ఒక్కవానకే కూలిపోయిందని, దీంతో స్థానికులు మురుగు కాల్వ దాటడానికి చెక్కలు వేసుకోగా చిన్నారులు, వృద్ధులు తరచూ జారి పడుతున్నారని చెప్పారు. 3వ వార్డులో తహసీల్దార్ కార్యాలయము వద్ద నిర్మించిన సిమెంటు రోడ్డు 4 నెలలకే గుంతలు పడి రాళ్లు పైకి లేచాయని అన్నారు. రోడ్డు ప్రమాదకరంగా ఉందంటూ ఆయన ఎర్రరంగుతో బోర్డు రాశారు. ఎస్టీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని, సమీపంలోని అపార్ట్మెంట్ వద్ద వేసిన సిసి రోడ్డును పరిశీలించారు. అభివృద్ధి పనులన్నీ నాసిరకంగా ఉన్నాయని, వైసిపి నాయకుల జేబులు నింపుకోవడానకే వీటిని చేశారని ఆరోపించారు. దీనిపై తాము అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వరు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో చేసిన పనులూ ఇంతే ఉన్నాయన్నారు. వీటన్నిటిపై విచారణ చేసి కాంట్రాక్టర్లను, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశీలనలో టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు బి.బాబురావు, ఏడుకొండలు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ కాల్వను పరిశీలిస్తున్న నరేంద్ర కుమార్

టపాసులు పొగ ప్రమాదకరం

ప్రజాశక్తి - మంగళగిరి

దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని రాజీవ్ గృహకల్ప యుపిహెచ్‌సి వైద్యులు ప్రియాంక సూచించారు. ఈ రంగురంగుల వెలుగులు, ఆనందాల మధ్య జరుపుకోవాల్సిన దీపావళి పండుగ నాడు చిన్నపాటి తప్పిదాలతో ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. టపాసులు కాల్చడం వల్ల వచ్చే పొగను గర్భిణీ స్త్రీలు, పీల్చకుండా మాస్కులు ధరించాలని, అందరూ చేతులకు గ్లౌజులు, కళ్లకు అద్దాలు పెట్టుకోవాలని సూచించారు. ముందుజాగ్రత్తగా నీటిని అందుబాటులో పెట్టుకోవాలని, అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

విరాళం అందజేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్, తదితరులు

గ్యార్మీ పండగ సందర్భంగా విరాళం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గ్యార్మీ పండగ సందర్భంగా మెల్లంపూడి ముస్లిములకు టిడిపి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ రూ.20 వేల విరాళాన్ని బుధవారం గుండిమెడలోని తన నివాసంలో అందించారు. కార్యక్రమంలో టిడిపి మెల్లంపూడి గ్రామ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఎస్‌కె కాశీంబాబు, ఎ.చంద్రశేఖరరెడ్డి, కరీమా, మస్తాన్, కె.కల్యాణ్, ఫయాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో రేడియాలజీ దినోత్సవం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ టి.సౌభాగ్యవాణి మాట్లాడుతూ 1895 నవంబర్ 8న రాణ్జెన్ ఎక్‌రే కిరణాలను కనుగొన్నారని, అందుకు గాను అతనికి నోబెల్ బహుమతిని దక్కిందని చెప్పారు. ఎక్స్‌రే కిరణాలను కనుగొన్న రోజును పురస్కరించుకొని అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని నిర్వహించునుకుంటున్నట్లు చెప్పారు. తొలుత రాణ్జెన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్‌తో పాటు రెడియాలజీ విభాగం స్టాఫ్, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ రేడియాలజీ టెక్నాలజీ రాష్ట్ర అధ్యక్షులు జి.రవీంద్రబాబు పాల్గొన్నారు.

బాండ్లు పంపిణీ చేసి టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

టిడిపి ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్‌లో భాగంగా బుధవారం స్థానిక 4వ వార్డులో ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను వివరించి భవిష్యత్‌కు గ్యారెంటీ బాండ్లు అందించారు. కౌన్సిలర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు జి.ప్రసాద్, పి.రమ్య పాల్గొన్నారు.

హెచ్‌ఆర్ 16 శాతం అమలు చేయాలి

పల్నాడు జిల్లా కలెక్టర్‌కు యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కేంద్రం నుండి 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 16 శాతం ఇంటిఅద్దె భత్యం (హెచ్‌ఆర్) అమలు చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ కోరారు. ఈ మేరకు యుటిఎఫ్ నాయకులు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జీవో నంబర్ 69 ప్రకారం కొన్ని గ్రామాలకు మాత్రమే ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేసి మరికొన్ని గ్రామాల అమలులో ఖజానా అధికారులు అభ్యంతర వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గతంలో నరసరావుపేట పట్టణానికి 8 కిలోమీటర్ల పరిధిలో ఉండి 12 శాతం హెచ్‌ఆర్ పొందుతున్న అందరికీ 16 శాతం అమలు చేయాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ప్రేమ్ కుమార్ చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారథి, జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహన్‌రావు, పట్టణ అధ్యక్షులు కోటేశ్వరరావు, నాయకులు సాంబయ్య, సాయి ఉన్నారు.

ఆర్టీసీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ధర్నా చేస్తున్న కార్మికులు

ఆర్టీసీలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న గ్రౌండ్ బుకింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీఎస్ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు బస్టాండ్ ఆవరణలో ప్రదర్శన నిర్వహించి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడంలో ఆర్టీసీ పూర్తి నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు, వీక్లీ ఆఫ్ లేకపోవటం, కనీస గుర్తింపు కార్డు లేకపోవడం వంటివి అత్యంత దారుణమన్నారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ బి.ముత్యాలరావు మాట్లాడుతూ పిఎఫ్, ఇఎస్ఐలు అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను యాజమాన్యం చిన్నచూపు చూస్తోందన్నారు. గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల అదే బస్సులో టిక్కెట్ కొనుక్కొని ప్రయాణించాల్సి వస్తుందన్నారు. 2019 వరకు ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా ఉన్న వారిని ఆర్టీసీ పీస్ రేటు కార్మికులుగా టెండరు చేర్చటం కార్మికుల హక్కులన్నీ హరించడమేనన్నారు. రీటెండర్ చేసి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతోపాటు గుర్తింపు కార్డు వంటివి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు శ్రీనివాసరావు, ఆర్టీసీ వర్కర్స్ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంపై దేశవ్యాప్త ప్రచారం : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు నాయకులు

ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ అనుబంధ సంస్థలైన జనవిజ్ఞాన వేదిక, ఇతర రాష్ట్రాల్లోని 40 సైన్స్ సంస్థలు ప్రముఖ శాస్త్రవేత్తలు సివి రామన్, మేరీక్యూరీ జయంతి రోజు నవంబర్ 7 నుండి జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 వరకూ శాస్త్రీయ దృక్పథ ప్రచారం నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో కెఎస్ లక్ష్మణరావు, జెవివి నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మూఢవిశ్వాసం, సుడోసైన్స్ నిరోధించటం కోసం శాస్త్రీయ దృక్పథంపై గ్రామాల్లో, పట్టణాల్లో, పాఠశాలల్లో, కళాశాలలు, యూనివర్సిటీల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాజాతాలు, సైన్స్ ప్రయోగాలు, మ్యాజిక్‌షోలు, స్లైడ్‌లు, పోస్టర్ల ప్రదర్శన, సోషల్ మీడియా వంటి వివిధ రూపాల ద్వారా ఈ ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. ఆర్టికల్ 51ఎ(హెచ్) ప్రకారం పౌరులందరూ శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు మాట్లాడుతూ సైన్స్ ఫర్ డెమోక్రసీ, సైన్స్ ఫర్ సెక్యులరిజం పేరుతో ప్రచారం జరుగుతుందన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని సృజనాత్మక శక్తిని పెంపొందింప చేయటమేనని సైంటిఫిక్ టెంపర్ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎం.కళాధర్, బి.ఆదిలక్ష్మి, ఎమ్‌డి.షకీలాబేగం, జి.వెంకటరావు, ఎస్.ఎం.సుభాని, ఎస్‌డి.గయాసుద్దౌలా పాల్గొన్నారు.

క్రీడల ద్వారా శారీరక, మానసిక దారుఢ్యం

జిల్లా క్రీడల అభివృద్ధి శాఖాధికారి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

క్రీడలను ప్రారంభిస్తున్న డిఎస్‌డిఒ వెంకటేశ్వరరావు

భారతదేశ నిర్మాణంలో పాలు పంచుకోనే యువతీ యువకులు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండాల్సిన అవసరం ఉందని, అందుకు విద్యార్థి దశలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ అధికారి వెంకటేశ్వరరావు చెప్పారు. బుధవారం స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో కన్నా విద్యాసంస్థల విద్యార్థుల 'క్రీడోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. క్రీడల పతాకాన్ని ఊపి క్రీడలను ప్రారంభించిన అనంతరం డిఎస్‌డిఒ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని చెప్పారు. ఇటీవల కౌలాలంపూర్‌లో జరిగిన ఆసియా క్రీడా పోటీల్లో భారతదేశ క్రీడాకారులు గణనీయ స్థాయిలో పతకాలు సాధించారని చెప్పారు. కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఉన్నతమైన విద్యాబోధనతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. 50, 100, 150, 200 మీటర్ల పరుగు పందేంతో పాటు షటిల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, హైజంప్, లాంగ్‌జంప్ పోటీల్లో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంగం డెయిరీకి ప్రభుత్వ ప్రోత్సాహం లేదు

- అమూల్ కోసం మిగతా డెయిరీల నిర్వీర్యం
- కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలో చైర్మన్ నరేంద్రకుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో అమూల్ పాల డెయిరీని ప్రోత్సహించి మిగతా డెయిరీలను నిర్వీర్యం చేయడానికి వైసిపి ప్రభుత్వం యత్నిస్తోందని సంగం డెయిరీ చైర్మన్ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు. స్థానిక అమరావతి రోడ్డులో ఒక ఫంక్షన్ హాలులో సంగం డెయిరి నూతన ఉత్పత్తులను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమూల్ వల్ల ఇతర డెయిరీలన్ని ఇబ్బందులు పడుతున్నాయని, అమూల్‌కు ప్రభుత్వం భూములిచ్చి, భవనాలు కట్టింస్తోందని, అయితే ఇతర డెయిరీలకు ఎటువంటి ప్రోత్సహం లేదని అన్నారు. ఒక్కో ప్రాంతంలో రూ.కోటి వరకు ఖర్చు పెట్టి అమూల్‌కు నిర్మాణాలు చేస్తున్న ప్రభుత్వం ఎప్పటి నుంచో రైతులకు సేవలందిస్తున్న సంగం డెయిరీకి మద్దతేమీ ఇవ్వడం లేదని విమర్శించారు.

ఇదిలా ఉండగా పాలను మాత్రమే విక్రయించే చిరు వ్యాపారులకు తగిన ప్రోత్సాహం ఇచ్చేందుకు నూతనంగా సంగం డెయిరీ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. మొత్తం పదమూడు రకాల నూతన బేకరీ ఉత్పత్తులు, స్వీట్స్‌ను నరేంద్ర కుమార్, పాలకవర్గ సభ్యులు విడుదల చేశారు. సంగం డెయిరి పాలను, పాల పదార్థాలలో నాణ్యత కోసం వివిధ దశలలో 114 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని, 8 వేలకు పైగా డిస్ట్రిబ్యూటర్లు, ఏజెంట్ల ద్వారా 82 రకాల పాలు, పాల ఉత్పత్తులను 160 వివిధ పరిమాణాల్లో లక్షలాది గృహాలకు సరఫరా చేస్తున్నామని నరేంద్ర చెప్పారు. రాష్ట్రంలో 6720 గ్రామాల్లో విస్తరించి 1,50,000 మంది పాడి రైతుల నుండి సంఘం డెయిరీ రోజువారి ప్రాతిపదికన దినసరి 7,80,000 లీటర్ల పాలను సంగం డెయిరి సేకరిస్తున్నామన్నారు. సాంకేతికంగా అధునాతన ప్లాంట్లలో ఉత్పత్తులను తయారు చేస్తున్నామని తెలిపారు. సంగం డెయిరిలో అత్యాధునిక టెక్నాలజీతో యాంత్రీకరణ ద్వారా ఆటోమేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. పాడి రైతులకు తగిన ప్రోత్సహాకాలు ఇస్తున్నామని, తమకు ఉత్పత్తిదారులు, వినియోగదారులు రెండు కళ్లని అన్నారు. పంపిణీ దారులు ఏజెంట్ల ఆదాయాలను పెంచడం కోసమే వివిధ రకాల కొత్త ఉత్పత్తులను తయారు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంగం డెయిరీ మేనేజింగ్ డైరక్టర్ గోపాలకృష్ణ, డైరెక్టర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.

గాజాపై యుద్ధం ఆపాలని కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

గాజాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఇప్పటికే వేలాది మంది ప్రజల మారణానికి కారణమైన ఇజ్రాయిల్‌పై ప్రపంచ దేశాలన్నీ ఒత్తిడి పెంచాలని కోరారు. యుద్ధ నివారణ వెంటనే చేపట్టాలని కోరుతూ బుధవారం రాత్రి తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గాజాలో ప్రస్తుతం ప్రజలకు నిత్యావసరాలతో సహా మందులు, తాగునీరు కూడా అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి చేసిన శాంతి ప్రతిపాదనలను అమెరికా దన్నుతో ఇజ్రాయిల్ తోసిపుచ్చడం అమానవీయ చర్యన్నారు. ప్రతి రోజూ సుమారు 130 మంది పిల్లలు ఈ దాడుల్లో బలైపోతున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుందన్నారు. యుద్ధం మొదలైన నెల రోజుల్లో నాలుగు వేల మంది చిన్నారులతో సహా పది వేల మంది పాలస్తీనీయులు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్‌లో 1400 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. ప్రదర్శనలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాకులు డి.శ్రీనివాస కుమారి, కె.కరుణాకరరావు, కె.మేరి, ఎ.శౌరిబ ర్తులం, తులసమ్మ, గోపిరెడ్డి, డి.విజయబాబు, రామచంద్రరావు, ఎల్.ఆచారి పాల్గొన్నారు.